డయేరియా నియంత్రణకు పకడ్బందీగా చర్యలు చేపట్టాలి

- డీఎంహెచ్ఓ కోటాచలం

రికార్డులను తనిఖీ చేస్తున్న డీఎంహెచ్ఓ కోటాచలం

చింతలపాలెం, అక్టోబర్ 28 : గ్రామంలో డయేరియా అదుపులోకి వచ్చే వరకూ పకడ్బందీగా చర్యలు చేపట్టాలని డీఎంహెచ్ఓ కోటాచలం అన్నారు. చింతలపాలెం మండల కేంద్రంలో తాత్కాలిక భవనంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని సోమవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమయానుకూలంగా ఎవరికి కేటాయించిన విధులను వారు కచ్చితంగా పాటించాలన్నారు. ఆయన వెంట జిల్లా సర్వేలెన్స్ అధికారి నాజియా, జిల్లా ఎపిడమాలజిస్ట్ సతీశ్, మెడికల్ ఆఫీసర్ సచిన్, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు ఉన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

కేఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో 1981-84 బ్యాచ్ బీకాం పూర్వ విద్యార్థులు

కోదాడ, అక్టోబరు 28 : కేఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో 1981-84 బ్యాచ్ బీకామ్ చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం హైదరాబాద్‌లో సోమవారం ఆనందోత్సాహాలతో జరుపుకొన్నారు. నాలుగు దశాబ్దాల అనంతరం నిర్వహించుకున్న ఈ సమ్మేళనంలో అప్పటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. అప్పుడు ఆంగ్లం బోధించిన మేరీ కుట్టి మేడమ్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ వేడుకలో పూర్వ విద్యార్థులు సూర్య ప్రకాశ్, బీఎస్ఆర్ వేణుగోపాల శర్మ, చింతలపాటి సైదిరెడ్డి, రాజేంద్రప్రసాద్, పద్మ, జయశ్రీ, అశోక్, మధు, రమేశ్, పరాంకుశం, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు అబ్జర్వర్‌గా మన్నెం సీతారాంరెడ్డి

మఠంపల్లి, అక్టోబర్ 28 : పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో నిర్వహించే రాష్ట్రస్థాయి అండర్ 17 బాల, బాలికల టోర్నమెంట్‌కు అబ్జర్వర్‌గా మట్టంపల్లికి చెందిన పీఈటీ మన్నెం సీతారాంరెడ్డి ఎంపికయ్యారు. విద్యార్థులకు వాలీబాల్‌లో శిక్షణ ఇచ్చి రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించేలా కృషి చేసిన సీతారాంరెడ్డిని వాలీబాల్‌లో ప్రత్యేకమైన షాట్ పాస్ స్పెషలిస్ట్‌గా, అబ్జర్వర్‌గా ఎంపిక చేశారు. ఆయన ఎంపిక పట్ల పీఈటీలు వీరస్వామి, సతీశ్, ముక్కంటి, బ్రదర్ వినోద్‌కుమార్‌రెడ్డి, మండల ప్రజలు అభినందించారు.

గిరిజన విద్యార్థుల కోసం ఆటో ఏర్పాటు

ఎన్నారై ఏర్పాటు చేసిన ఆటో వద్ద విద్యార్థులు

మద్దిరాల, అక్టోబర్ 28 : మండలంలోని చిన నెమిల ఆవాస గ్రామాలైన గుట్టకాడి తండా, సాముల తండా, సెట్రామ్ తండా విద్యార్థులు చిననెమిల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రావడానికి గ్రామానికి చెందిన ఎన్నారై దామెర సంతోష్‌కుమార్ ఉచిత ఆటో ఏర్పాటు చేశారు. తన ఊరి బడి పిల్లల చదువుకు నడక దూరం కాకూడదని రూ. 30 వేలతో ఆటోను ఉదారంగా ఇచ్చినట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. గతంలో పాఠశాలలో అదనపు తరగతి గది, బోరింగ్ పంపు, డెస్క్ బెంచీలు, ఫ్యాన్లు, మైక్ సెట్ అందించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు దాతను అభినందించారు.

రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు మఠంపల్లి విద్యార్థులు

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు

మఠంపల్లి, అక్టోబర్ 28 : ఉమ్మడి నల్లగొండ స్థాయిలో అండర్ 14 వాలీబాల్ విభాగంలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు మఠంపల్లి మండల విద్యార్థులు ఎంపికైనట్లు పీఈటీ మన్నెం సీతారాంరెడ్డి తెలిపారు. వర్దాపురం ఉన్నత పాఠశాలకు చెందిన ఎస్.హర్షిత, ఎన్.మల్లీశ్వరి, బిల్యానాయక్‌తండా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన బి.జయ, మాంట్‌ఫోర్ట్ స్కూల్‌కు చెందిన యశ్వంతి, హర్షిత ఎంపికైనట్లు పేర్కొన్నారు.

హత్యాయత్నంపై పోలీసుల విచారణ

విచారణ చేస్తున్న సీఐ చరమందరాజు

పాలకవీడు, అక్టోబర్28 : నేరేడుచర్ల బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వెచ్చా సందీప్‌పై ఆదివారం కత్తులతో హత్యాయత్నం జరిగిన ఘటనపై హుజూర్‌నగర్ సీఐ చరమందరాజు ఆధ్వర్యంలో విచారణ చేపట్టారు. జాన్‌పహాడ్ దర్గా గ్రామంలో సోమవారం హత్యాయత్నం జరిగిన సంఘటనా స్థలాన్ని ఆయన పరిశీలించారు. ఘటనపై స్థానికులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీఐ చరమందరాజు మాట్లాడుతూ జరిగిన ఘటనపై కేసు దర్యాప్తు చేస్తున్నామని, నిందితులను త్వరలోనే పట్టుకొని కోర్టుకు రిమాండ్ చేస్తామని తెలిపారు. ఆయన వెంట ఎస్ఐ లక్ష్మీనారాయణ ఉన్నారు.

షెడ్యూల్డ్ కులాల రైతులకు పెరటి కోళ్లు పంపిణీ

గరిడేపల్లి, అక్టోబర్ 28 : మండలంలోని గడ్డిపల్లి కేవీకేలో ఐసీఏఆర్ అటారీ, హైదరాబాద్ వారి ఆర్థిక సహకారంతో షెడ్యూల్డ్ కులాల రైతులకు పెరటి కోళ్లను సోమవారం ఉచితంగా పంపిణీ చేసినట్లు కేవీకే గృహ విజ్ఞాన శాస్త్రవేత్త ఎన్.సుగంధి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెరటి కోళ్ల పెంపకం ద్వారా షెడ్యూల్డ్ కులాల రైతులు ఆర్థికంగా పురోభివృద్ధి సాధించవచ్చన్నారు. కార్యక్రమంలో ఉద్యానవన శాస్త్రవేత్త సీహెచ్ నరేశ్, సూపరింటెండెంట్ ఉపేందర్, టి.మాధురి, కట్టెల శ్రీను, 25 మంది గాజుల మల్కాపురం గ్రామ మహిళలు, రైతులు పాల్గొన్నారు.

3న ధర్మ సమాజ్ పార్టీ మహా సమ్మేళనం

నేరేడుచర్ల, అక్టోబర్ 28 : నవంబర్ 3న హైదరాబాద్‌లోని ఆదిబట్లలో నిర్వహించే ధర్మ సమాజ్ పార్టీ మహా సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని ఆ సంఘం నియోజకవర్గ ఇన్‌చార్జి అవిరెండ్ల జ్యోతి కోరారు. నేరేడుచర్లలో సోమవారం మహాసమ్మేళన కరపత్రాన్ని విడుదల చేసి మాట్లాడారు. కార్యక్రమంలో కొండమీద శ్రీనివాస్, సూరపల్లి సైదులు, భాస్కర్, నాగేంద్రబాబు, నర్సయ్య తదితరులు ఉన్నారు.

ఏఈలుగా బాధ్యతల స్వీకరణ

నాగారం, అక్టోబర్ 28 : నాగారం మండల కేంద్రంలోని పంచాయతీరాజ్ ఉప కార్యనిర్వాహక ఇంజినీర్ కార్యాలయంలో నూతన అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లుగా కుమారస్వామి, మహేశ్ సోమవారం బాధ్యతల స్వీకరించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ NAMASTHE TELANGANA CLASSIFIEDS

PLOT FOR SALE

★గజం: 2,500/- నార్కెట్‌పల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో స్విమ్మింగ్ పూల్, కాటేజీ, 30 పండ్ల మొక్కలు, 30 ఎర్రచందనం మొక్కలతో 5 & 10 గుంటల ప్లాట్స్ అమ్మబడును. దసరా ఆఫర్ 10 గ్రా. గోల్డ్ కలదు. 6304222202.
NT-338782

WANTED

★హైదరాబాద్ & తెలంగాణ జిల్లాల్లోని ప్రముఖ టెలికాం టవర్ కంపెనీలో పనిచేయడానికి డిప్లొమా/ ITI చదివిన ఎల్క్ట్రీషియన్లు కావలెను. ఫోన్: 9177333978.
NLG-NT-98842

SSC, Inter Memo పోయినవి

తండ జహంగీర్, S/o. తండ సిద్దయ్య R/o. (Village Post) మోటకొండూరు, మండలం: మోటకొండూరు, జిల్లా యాదాద్రి భువనగిరి, నా యొక్క SSC & Inter, MLT రెండు పాస్ మెమోలు పోయినవి SSC ZPHS మోటకొండూరు. Roll No.0431046, Inter Govt Junior College కానిగూడ, రూల్ నెం.652751, మోటకొండూరు నుండి భువనగిరి వెళుతుండగా పోయింది దొరికినవారు.
సంప్రు॥9848069992

NAME CHANGE

I, GANJI RAMESHAM (Old Name) R/o.2-37, Yelikatta Village, Chityala Mandal Nalgonda District, Telangana State. 508114, I have changed my Name as Ganji Ramesh (New Name)

మీకు కావలసిన సమాచారం కొరకు సులభతరమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | కోదాడ : 9182777630
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777630 | తుంగతుర్తి : 9182777630

ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

- ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షించాలి
- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్

సూర్యాపేట, అక్టోబర్ 28 : ప్రజావాణిలో వచ్చే ప్రతి అర్జీని పరిష్కరించాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధికారులను ఆదేశించారు. ఐడీఓసీ సమావేశ మందిరంలో సోమవారం ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని అర్జీదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించి మాట్లాడారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిరంతరం మండలాల ప్రత్యేక అధికారులు పర్యవేక్షించాలని, రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం తరలించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న బీసీ కుల గణనని జిల్లాలో పకడ్బందీగా నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని తాసీల్దార్లు, ఎంపీడీఓలకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సూచించారు. జిల్లా నుంచి అధికారులు మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రానికి శిక్షణ కోసం వెళ్లారని, వారికి శిక్షణ పూర్తి అయి వచ్చే లోపు మండలాల నుంచి కుల గణనకు అవసరమయ్యే ఎన్యూమరేటర్ల జాబితాను సిద్ధం చేసి పంపించాలని, వారికి జిల్లాలో శిక్షణ తరగతులు నిర్వహించాలని చెప్పారు. 150 గృహాలకు ఒక బృందం సర్వే చేయాలని, ఏ ఒక్క ఇంటినీ వదిలి పెట్టకుండా వివరాలు సేకరించాలని తెలిపారు. ప్రజావాణిలో భూ సమస్యలపై 32 దరఖాస్తులు, డీడబ్ల్యూఓ 13, డీఆర్‌డీఓ 8, డీపీఓ 4 ఇతర శాఖలకు సంబంధించి 17 మొత్తం 74 దరఖాస్తులు అందాయని, సంబంధిత శాఖలకు తదుపరి చర్యలకు పంపించినట్లు చెప్పారు. కార్యక్రమంలో డీఆర్‌డీఓ అప్పారావు, డీఏఓ శ్రీదర్‌రెడ్డి, డీడబ్ల్యూఓ నరసింహారావు, సంక్షేమ అధికారులు శంకర్, లత, బీసీ వెల్ఫేర్ అధికారి అనసూర్య, డీసీఓ పద్మజ, డీపీఓ నారాయణరెడ్డి, కలెక్టరేట్ సూపరింటెండెంట్స్ పద్మారావు, శ్రీలత, వివిధ శాఖల అధికారులు, అర్జీదారులు పాల్గొన్నారు.

అక్రమ భూ బదలాయింపు కేసులో జయశ్రీకి బెయిల్

హుజూర్‌నగర్, అక్టోబర్28 : అక్రమంగా భూ బదలాయింపు కేసులో అప్పటి హుజూర్‌నగర్ తాసీల్దార్ వజ్రాల జయశ్రీకి బెయిల్ మంజూరు చేస్తూ హుజూర్‌నగర్ జూనియర్ సివిల్ కోర్టు మెజిస్ట్రేట్ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. 20 రోజులుగా హుజూర్‌నగర్ సబ్ జైలులో ఉన్న ఆమె బెయిల్ రాకతో సాయంత్రం విడుదలైనట్లు సమాచారం.

భార్యను కాపురానికి రానివ్వడం లేదని అత్తపై అల్లుడి దాడి

నేరేడుచర్ల, అక్టోబర్ 28 : తన భార్యను కాపురానికి రానివ్వడం లేదని అత్తపై అల్లుడు ఇనుప రాడ్డుతో దాడి చేసిన ఘటన సోమవారం నేరేడుచర్ల పట్టణంలో చోటు చేసుకుంది. ఎస్ఐ రవీందర్ నాయక్ తెలిపిన వివరాల ప్రకారం నల్లగొండ జిల్లా త్రిపురారం మండలం మాటూరు గ్రామానికి చెందిన లావుడి నాగేశ్వర్‌రావుకు సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం చెరువుతండాకు చెందిన బాణోత్ సునీతకు 15 సంవత్సరాల క్రితం వివాహమైంది. గత సంవత్సరం నుంచి అత్త బానోత్ నీల (45) తన భార్య సునీతను కాపురానికి పంపకపోవడంతో ఇటీవల ఇరువర్గాలు పెద్ద మనుషుల సమక్షంలో పలు ఒప్పందాలు చేసుకున్నారు. అయినప్పటికీ భార్య కాపురానికి రాకపోవడంతో ఆగ్రహించిన నాగేశ్వర్‌రావు నేరేడుచర్లకు వచ్చి జాన్‌పహాడ్ రోడ్డులో తోపుడు బండిపైన వస్తువులు కొనుగోలు చేస్తున్న నీలను ఇనుప రాడ్డుతో తలపై తీవ్రంగా గాయపరిచాడు. దీంతో రక్తస్రావం అవుతున్న ఆమెను స్థానికులు 108లో మిర్యాలగూడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

నేరేడుచర్ల, అక్టోబర్ 28 : అక్రమంగా తరలిస్తున్న 8 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకొని ఆటోను సీజ్ చేసినట్లు సోమవారం ఎస్ఐ రవీందర్ నాయక్ తెలిపారు. నేరేడుచర్ల పట్టణంలోని రామాపురం రోడ్డులో వాహనాలు తనిఖీ చేస్తుండగా పట్టణంలోని శివాజీ నగర్‌గకు చెందిన ఇంజమూరి సురేశ్ రేషన్ బియ్యాన్ని తన ఇంట్లో ఉన్న పిండి మిల్లు ద్వారా నూకలుగా మార్చాడు. 16 బస్తాలను కోళ్ల ఫారాని అమ్మడానికి వెళ్తూ పట్టుబడినట్లు తెలిపారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

హుజూర్‌నగర్, అక్టోబర్ 28 : హుజూర్‌నగర్‌లోని 18 వార్డుకు చెందిన నిఖికు మంజూరైన రూ.53,500 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తన్నీరు మల్లిఖార్జున్ బాధితులకు ఆదివారం అందజేశారు. కార్యక్రమంలో జక్కుల మల్లయ్య, కోడి ఉపేందర్, మైనార్టీ నాయకులు అజీజ్ పాష, సుబ్బరాజు పాల్గొన్నారు.

మహాలక్ష్మి పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

హుజూర్‌నగర్, అక్టోబర్28 : మహాలక్ష్మి పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని డీసీసీ మాజీ ఉపాధ్యక్షుడు మన్సూర్ అలీ అన్నారు. గ్రీవెన్స్ డే సందర్భంగా సోమవారం మున్సిపల్ కమిషనర్ యాకూబ్ పాషను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.

తల్లీకూతురు అదృశ్యం

హుజూర్‌నగర్, అక్టోబర్28 : హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన షేక్ షబీదా (31)తో పాటు కుమార్తె ఇషా(9) తప్పిపోయారని తండ్రి షేక్ గన్ సైదా సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఆదివారం ఇంటి నుంచి బయటకు వెళ్లి రాలేదని పేర్కొన్నాడు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ముత్తయ్య తెలిపారు.

బైకును ఢీ కొట్టిన వ్యాను.. ఒకరు మృతి

కోదాడ రూరల్, అక్టోబర్28 : బైకును డీసీఎం ఢీ కొట్టడంతో ఒకరు మృతి చెందగా, మరొకరికి తీవ్రగాయాలైన సంఘటన సోమవారం రాత్రి కోదాడ-మేళ్లచెర్వు ప్రధాన రహదారిపై గల మైహోం ఎస్టేట్ వద్ద చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధి గణపవరం గ్రామానికి చెందిన ఎన్.సైదులు(40), గూడెపు పుల్లయ్య కోదాడలో కూలీ పనులు ముగించుకుని బైక్‌పై తిరుగు ప్రయాణంలో మేళ్లచెర్వు వైపు నుంచి వస్తున్న మినీవ్యాను ఢీ కొట్టడంతో సైదులు అక్కడికక్కడే మృతి చెందాడు. గాయాలైన పుల్లయ్యను కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. దీనిపై ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

ఆర్థిక సాయం

నడిగూడెం, అక్టోబరు 28 : మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన కేశగాని సతీశ్ డీజే సౌండ్ శబ్దానికి ఇటీవల గుండెపోటుతో మృతిచెందాడు. సతీశ్ కుటుంబానికి బీజేపీ గ్రామశాఖ ఆధ్వర్యంలో సోమవారం పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు.

'పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలి'

ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు

సూర్యాపేట టౌన్, అక్టోబర్ 28 : పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల స్కాలర్ షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ తక్షణమే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్‌వర్మ డిమాండ్ చేశారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయం ఎదుట సోమవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్ స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లిస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పది నెలలు అవుతున్నా నేటి వరకు ఇవ్వలేదన్నారు. సంక్షేమ వసతి గృహాల మెస్, కాస్మోటిక్ చార్జీలు, హాస్టళ్ల అద్దె భవనాల కిరాయిలు కూడా ఇవ్వకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ ఆర్భాటాల కోసం లక్షల కోట్ల రూపాయల ప్రజా ధానాన్ని వృథా చేస్తున్న ప్రభుత్వం విద్యార్థుల బంగారు భవిష్యత్తుతో చెలగాటమాడుతున్నదని తెలిపారు. అనంతరం తాసీల్దార్ శ్యాంసుందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బానోతు వినోద్, జిల్లా నాయకులు సంతోష్, షేక్ మీరాజ్, పేరాబక త్రినాథ్, షేక్ అజీమ్, త్రివేణి, శృతి, స్పందన, రేవతి, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా వేంకటేశ్వర స్వామి కల్యాణం

స్వామి వారి కల్యాణం నిర్వహిస్తున్న పండితులు

నేరేడుచర్ల, అక్టోబర్ 28 : నేరేడుచర్ల పట్టణంలోని శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వర స్వామి ఆలయంలో సోమవారం స్వామివారి కల్యాణ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఆలయ పూజారులు శ్రీనివాస శాస్త్రి, శ్రీపాద శర్మ, సంతోష్ ఆధ్వర్యంలో వేద మంత్రాలతో కల్యాణాన్ని కమనీయంగా జరిపించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్ర వేళ పట్టణ పురవీధుల్లో స్వామి వారి ఉత్సవ విగ్రహాన్ని ట్రాక్టర్‌పై ఊరేగించగా మహిళలు మంగళ హారతులు ఇచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు కొణతం చిన్న వెంకటరెడ్డి, మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్ల సురేశ్‌రెడ్డి, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రాచకొండ రాంమ్మోహన్‌రావు, సోమప్ప ఆలయ చైర్మన్ చిత్తనూరి సత్యనారాయణ, ఆలయ కమిటీ ధర్మకర్తలు పాల్వాయి శ్రీను, రమేశ్, నాయకులు కట్ట గణేశ్ రెడ్డి, బెల్లంకొండ నరసింహారావు, పొనుగోటి జంగారావు, మర్రి శ్రీనివాస్, యడవల్లి వెంకటరెడ్డి పాల్గొన్నారు.

గుండెపోటుతో ఆర్యవైశ్య సంఘం నేత మృతి

పాల్వాయి రమేశ్

నేరేడుచర్ల : స్థానికంగా వేంకటేశ్వర స్వామి కల్యాణాన్ని వైభవంగా దగ్గర ఉండి నిర్వహించిన నేరేడుచర్ల పట్టణ ఆర్యవైశ్య సంఘం, టీడీపీ పట్టణ అధ్యక్షుడు పాల్వాయి రమేశ్ సోమవారం గుండెపోటుతో మృతి చెందారు. వేంకటేశ్వర స్వామి ఆలయ ధర్మకర్తలో రమేశ్ ఒకరు. కల్యాణ తంతు పూర్తయిన కొద్ది నిమిషాలకే గుండెపోటుతో అపస్మారక స్థితిలోకి వెళ్లారు. వెంటనే అక్కడ ఉన్న భక్తులు, మిత్రులు, కుటుంబ సభ్యులు హుటాహుటిన చికిత్స నిమిత్తం మిర్యాలగూడ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. దీంతో నేరేడుచర్లలో విషాద చాయలు అలుముకున్నాయి. పలువురు ప్రజా ప్రతినిధులు, రాజకీయ వేత్తలు, వ్యాపారస్తులు, భౌతికాయంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు.

సీరియల్ ప్రకారం ధాన్యం కొనుగోలు చేయాలి

మాట్లాడుతున్న తాసీల్దార్ శ్రీనివాసులు

అర్వపల్లి, అక్టోబరు 28 : ధాన్యాన్ని సీరియల్ ప్రకారం కొనుగోలు చేయాలని తాసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు అన్నారు. మండల సమాఖ్య కార్యాలయంలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కమిటీ సభ్యులకు, ట్యాబ్ ఆపరేటర్లకు సోమవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తాసీల్దార్ మాట్లాడుతూ సెంటర్ నిర్వాహకులు రైతులకు ఇబ్బందులు జరుగకుండా కొనుగోలు చేస్తూ బిల్లులను వెంటనే ట్యాబ్‌లో ఎంట్రీ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఏఓ గణేశ్, ఏపీఎం వలిశెట్టి మల్లేశ్, ఏఈఓ సత్యం, సీసీ నగేశ్, కమిటీ సభ్యులు, వీఓఏలు తదితరులు పాల్గొన్నారు.

బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ధనుంజయ

నేరేడుచర్ల, అక్టోబర్ 28 : బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నేరేడుచర్లకు చెందిన ధూళిపాళ ధనుంజయ నాయుడు ఎన్నికయ్యారు. హైదరాబాద్‌లో జరిగిన బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర స్థాయి కౌన్సిల్ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆయన తెలిపారు.

పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

విజేతలకు బహుమతులు అందిస్తున్న సీఐ రాము

కోదాడ రూరల్, అక్టోబర్ 28 : విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని కోదాడ పట్టణ సీఐ రాము అన్నారు. పోలీసు అమరవీరుల వారోత్సవాల సందర్భంగా పట్టణ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులకు మహేంద్ర యూత్ అధ్యక్షుడు లాజర్ సైబర్ నేరాలపై నిర్వహించిన వ్యాస రచన పోటీలో విజేతలకు సోమవారం బహుమతులు అందించి మాట్లాడారు. ఇన్‌చార్జి హెచ్ఎం మార్కండేయ, ప్రజాప్రతినిధులు ఎస్‌కే నయీం, పంది తిరపయ్య, షరీఫ్, నజీర్, కర్ల సుందర్‌బాబు, అలిమ్, రాహుల్, వేణు, గణేశ్ పాల్గొన్నారు.

వైద్య ఖర్చులకు బీఆర్ఎస్ చేయూత

హుజూర్‌నగర్ రూరల్, అక్టోబర్28 : మండలంలోని వేపల సింగారం గ్రామానికి చెందిన షేక్ సైదాబి వైద్య ఖర్చుల నిమిత్తం గ్రామ బీఆర్ ఎస్ నాయకులు రూ.10వేల ఆర్థిక సహాయాన్ని సోమవారం అందజేశారు. మాజీ సర్పంచ్ అన్నెం శిరీషారెడ్డి, పల్లె నాగిరెడ్డి, ఓబుల్‌రెడ్డి , రామ్మోహన్ రెడ్డి, సాముల బ్రహ్మారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మోహన్ రెడ్డి, షేక్ నాగుల్ మీరా పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్స్ బుక్స్ పంపిణీ

అర్వపల్లి, అక్టోబర్ 28 : రిటైర్డు ప్రిన్సిపాల్ కొణతం శ్రీనివాస్‌రెడ్డి తన తండ్రి సత్యనారాయణరెడ్డి 47వ వర్ధంతి సందర్భంగా సోమవారం తిమ్మాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు, కొంత క్రీడా సామగ్రిని పంపిణీ చేశారు.

'మహిళ లకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి'

నూతనకల్ ; అక్టోబర్ 28 : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని బీఆర్ఎస్ మాజీ ఎంపీటీసీ సభ్యురాలు మున్న లక్ష్మీమల్లయ్య డిమాండ్ చేశారు. మండలకేంద్రంలో సోమవారం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ నేతలు అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతి మహిళకు రూ.2,500, కల్యాణలక్ష్మి కింద తులం బంగారం, మహిళా సంఘాలకు వడ్డీ లేకుండా రూ.10 లక్షలు ఇస్తామని చెప్పారని, వాటిని వెంటనే అమలు చేయాలన్నారు. అమ్మక్క, పుల్లమ్మ, సుమిత్ర, అనిత, మమత పాల్గొన్నారు.

కేసుల దర్యాప్తును వేగవంతంగా చేయాలి

- ఎస్పీ సన్ ప్రీత్‌సింగ్

పోలీస్‌స్టేషన్‌లో రిజిస్టర్లను పరిశీలిస్తున్న ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

మోతె, అక్టోబరు 28 : సాంకేతికను వినియోగించుకుంటూ లక్ష్యంతో పని చేయాలని ఎస్పీ సన్ ప్రీతిసింగ్ అన్నారు. మోతె పోలీస్‌స్టేషన్‌లో సోమవారం ఆయన తనిఖీ నిర్వహించారు. పోలీస్‌స్టేషన్ డైరీ, రిషప్షన్ రిజిస్టర్‌ను పరిశీలించారు. మండల పరిధిలో తరుచుగా నమోదువుతున్న నేరాలు, ఫిర్యాదులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసులను వేగవంగా దర్యాప్తు చేయాలని, బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని అన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని, సామాజిక రుగ్మతలు, అసాంఘిక చర